GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 5-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# జలదిగ్బంధనంలో ప్రభుత్వ కార్యాలయాలు

- చౌటుప్పల్ ఊర చెరువు నిండి లోతట్టు కాలనీలలోకి వరద నీరు ...
- సర్వీస్ రోడ్డులో స్తంభించిన చిరు వ్యాపారాలు...
- మోడల్ స్కూల్ కు వెళ్లే దారి మునక...
- పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

3లో






# భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే

- ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ముందుకు రావాలి...
- ప్రభుత్వ విద్య, వైద్యం బాగున్నప్పుడే పేదలకు న్యాయం...
- మల్ల ఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవం..
- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...
- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 4. క్రైమ్ మిర్రర్ :** భావితరాల భవిష్యత్తు విద్యార్థులదేనని వారికి ఎంత చేసిన తక్కువే అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో చౌటుప్పల్ పట్టణంలో మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రస్థాయి మల్లఖంబ్ క్రీడల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న 7 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల వందన సమర్పణ స్వీకరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భావితరాల భవిష్యత్తు విద్యార్థులదేనని వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. విద్యార్థులు చదువులోనే కాదు క్రీడల్లో

మిగతా 2లో

# విలేకరులపై భూతు పురాణం, వాట్స్ యాప్ గ్రూపుల్లో వ్యంగంగా పోస్టులు

- నస్తిపూర్ ప్రభుత్వ భూమి కబ్జా వార్త రాసిన విలేఖరులకు బెదిరింపులు
- అక్రిడేషన్ ఉన్నవారే విలేకరులంటు వెక్కిరింతలు, బెదిరింపులు, రుసరుసలు
- మరో విలేఖరిని మాట్లాడుదాము అని పిలిచి దాడికి యత్నం
- ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మాణానికి పనులు షురూ
- తన సొంత భూమి అన్నట్టు మాజి సర్పంచ్ ఓ వ్యక్తికి ధారాదత్తం
- అంత తన కనుసన్నల్లో ఓ పెత్తందారు చక్రం తిప్పుతున్న వైనం
- ప్రభుత్వ భూములు ధారాదత్తం చెయ్యడానికి గ్రామస్తులకు అధికారం ఉందా.?
- నస్తిపూర్ లో ప్రభుత్వ భూమి కబ్జా పై ఎమ్మార్వో స్పందన
- కబ్జాలు చేస్తే కఠిన చర్యలు ఎమ్మార్వో ఎస్.కె పర్వీన్ షేక్
- పోలీసులకి పిర్యాదు చేసిన విలేకరులు

9లో



# భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే




రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు చరవాణిలకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ విద్య,ప్రభుత్వ వైద్యం రెండు బాగున్నపుడే పేదలకు న్యాయం జరిగినట్లన్నారు. గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉందన్నారు. ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతుగా ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు.సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు.



## -విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి: జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ సేవకు అంకితం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మల్ల ఖంబ్ క్రీడ విద్య విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వాన్ని కలిగిస్తుందన్నారు. పాఠశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల,తాజా మాజా కౌన్సిలర్లు, క్రీడా అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి



### కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (క్రైంమిర్రర్) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 12 డివిజన్ లోని హిమయత్ సాగర్, 20వ డివిజన్ లోని కాళీమందిర్ జంక్షన్, 15వ డివిజన్ లోని సన్ సిటీ ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. రహదారిపై స్వీపింగ్ చేస్తున్న సమయంలో వేగంగా వచ్చే వాహనాలను దృష్టిలో పెట్టుకోని అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీ ఎస్ఐజీ వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.






# రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన శిక్షలు తప్పవు

### మిర్యాలగూడ డీఎస్పీ వార్నింగ్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 4:** తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పోలీసు సబ్-డివిజన్ కార్యాలయంలో స్కూల్ బస్సుల, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించని స్కూల్ బస్సు డ్రైవర్లతో పాటు యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే డ్రైవింగ్‌ను అస్సలు సహించబోమన్నారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కిస్తే, మద్యం సేవించి వాహనాలు నడిపితే, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులపై కూడా చర్యలు తప్పవన్నారు.సదస్సులో మిర్యాలగూడ వన్‌టౌన్, టూటౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య, పి.ఎన్.డి. ప్రసాద్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలు, చెత్త- నాగుపాముల ఆశ్రయం!

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్,నవంబర్ 4:** పట్టణంలో రంగ్రీజ్ బజార్ ప్రాంతం పాముల సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి శివాలయం వైపుకు వెళ్లే మార్గంలో పాడుబడ్డ భవనాలు, చెత్త, పొదలు అధికంగా ఉండటంతో పాముల కాటుకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ఒకవైపు సంవత్సరాలుగా మూతపడిన థియేటర్ భవనం, మరొకవైపు పాడుబడిన పాఠశాల, పక్కనే ఐబీ ఆఫీసు వద్ద పెరిగిపోయిన పొదలు%ొ% ఇలా మొత్తం ప్రాంతం చెత్తతో నిండిపోవడం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల కారణంగా నాగుపాములు, జెరిగోడ్లు, పింజరలు తరచూ కనిపిస్తున్నాయన్నది స్థానికుల వేదన.గతంలో ఇదే సమస్య రావడంతో కొంతమంది భవన యజమానులు చెట్లను తొలగించినప్పటికీ, మళ్లీ చెత్త పేరుకుపోయి పాములకు రాజ్యమేలుతోంది. వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో పాడుబడ్డ భవనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, ప్రాంతాన్ని శుభ్రం చేయించి పాముల సమస్యను నివారించాలని మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా, పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందిని తరచూ పంపాల్సి ఉందని స్థానికులు సూచిస్తున్నారు.



## ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం

సదర్ కమిటీ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్



**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపూరం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం నిర్వహించారు. తోలుత దున్నరాజులకు అలంకరణ పూజలు చేసి పలు విన్యాసాలు ప్రదర్శింపజేశారు. యాదవులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దున్నపోతు విన్యాసాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యదవ్,బండారి నర్సింహా, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసు యాదవ్,పాక చిరంజీవి యాదవ్,పబ్బు రాజు గౌడ్,అందోల్ మైసమ్మ చైర్మన్ చిలుకురి మల్లారెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, యాదవ సంఘ గ్రామ అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈడదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేన, సభ్యులు బోయిని గోపాల్, ఈడుదుల నరేష్,గోపనగోని నగేష్,గొలుసుల శ్రీశైలం,కతరగోని శివ, సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్,ఈడుదుల రంజిత్, రాజేష్, కొత్త మహేష్ యాదవ్, బోయిని రాము యాదవ్,పెంబళ్ల శ్రీకాంత్, బోయిని హరీష్ యాదవ్,మల్లికార్జున నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల విజయ్, రాంప్రసాద్ యాదవ్, ఈడుదుల సురేష్ యాదవ్,గోపి లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు,హరిప్రసాద్ యాదవ్,ఎర్రయ్య యాదవ్, ఈడుదుల మస్తాన్ బాబు,నార్లకొండ మాసయ్య,బోయిని లింగస్వామి,ఈడదుల ఆగయ్య యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి నారాయణ హై స్కూల్ లో ఘనంగా క్రీడా మహోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మంగళవారం నారాయణ హైస్కూల్లో ఘనంగా క్రీడా మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐలు శ్రీశైలం దేవేందర్ పీ ఏ సి ఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతో అవసరమని తెలియజెప్పి విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు ఇట్టి కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం వల్లి కుమార్ కోఆర్డినేటర్స్ కనకరాజు అనూష వనిత ప్రిన్సిపల్స్ దివ్య లక్ష్మణ్ తెరిసా స్వర్ణ రాణి డిన్స్ వైస్ ప్రిన్సిపల్ ఏవోస్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




# జలదిగ్బంధనంలో ప్రభుత్వ కార్యాలయాలు



**చౌటుప్పల్. నవంబర్ 04. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పుర పాలక కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లక్కారం, చౌటుప్పల్ ఊర చెరువులు పూర్తిగా నిండుకున్నాయి. చెరువుల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చౌటుప్పల్ లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు చౌటుప్పల్ ఊర చెరువు కింద ఉన్న పలు లోతట్టు కాలనీల ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన క్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. 13వ వార్డు పూర్తిగా నీట మునగడంతో ఇళ్ల చుట్టూ నీరు చేరి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఊర చెరువు కింద ఉన్న లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయమై రోడ్లను వరద నీరు ముంచెత్తింది. పలుమార్గాలలో రాకపోకలకు వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్లో వరద నీరు చేరడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పలు షాపులలోకి కూడా వరద నీరు చేరి వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. త్వరితగతిన వరద సమస్యకు పరిష్కార మార్గాన్ని చూడాలని వ్యాపారులు అధికారులను కోరుతున్నారు.

**-ఇబ్బందులు ఎదుర్కొన్న మోడల్ స్కూల్ విద్యార్థులు....**

చౌటుప్పల్ ఉర చెరువు పూర్తిగా నిండడంతో ఎంపీడీవో,ఆర్డీవో కార్యాలయం ముందు నుంచి ఉన్న రోడ్డు పైకి చెరువు నీరు చేరడంతో ఆ రోడ్డు మార్గం గుండా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆ రోడ్డు మార్గం గుండా నిత్యం ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు,లక్కారం గ్రామ ప్రజలు, మెడల్స్ లో ఉన్న కాలనీవాసుల రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు మార్గం పైకి పూర్తిగా చెరువు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రజలు వాపోతున్నారు. ఆ రోడ్డు మార్గం గుండా వెళ్లే పరిస్థితి లేక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వాహనాలు లక్కారం గ్రామం నుండి చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే పరిస్థితిని చక్క దిద్దాలని విద్యార్థులు,తల్లిదండ్రులు కోరుతున్నారు. చెరువులోకి భారీ వరద నీరు చేరి రోడ్డుపైకి నీరు రావడంతో ప్రజలు ఎవరు రాత్రివేళ ఆ మార్గం గుండా రాకపోకలు సాగించొద్దని అధికారులు కోరారు.

**నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు...**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చెరువు పూర్తిగా నిండడంతో ఊర చెరువు అంచున ఉన్న ఎంపీడీవో కార్యాలయం, సంఘమిత్ర భవనం,మినీ పాల శీతలీకరణ కేంద్రం,టీటీడీ కళ్యాణ మండపం,ఆర్డీవో కార్యాలయాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. ఎంపీడీవో కార్యాలయం మాదిరిగానే ఆర్డీవో కార్యాలయం కూడా ముంపుకు గురయ్యే అవకాశం ఉంది. అలాగే స్మశాన వాటిక కూడా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ప్రభుత్వ కార్యాలయాలు నీట మునగడంతో అప్రమత్తమమైన అధికారులు పలు ముఖ్యమైన పైళ్లన సురక్షితంగా పై అంతస్తులోకి చేర్చినట్లు తెలిసింది. ఎంపీడీవో కార్యాలయం పూర్తిగా నీట మునగటంతో ప్రజా కార్యకలాపాల సేవలకు పూర్తిగా ఆటంకం ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాల క్రితం కూడా ఇదే మాదిరిగా ప్రభుత్వ కార్యాలయాలు జలదిగ్బంధనంలో చిక్కుకోవడంతో ఎమ్మార్వో కార్యాలయాన్ని మార్చారు. అలాగే ఆర్డిఓ, ఎంపీడీవో, సంఘమిత్ర కార్యాలయాలను కూడా సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రజా సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం భారీ వృక్షం కూలడంతో పలు ప్రజాసేవలకు అంతరాయం ఏర్పడింది. ఊర చెరువు వరదనీరు కార్యాలయాల ముందు ఉన్న రోడ్డుపైకి చేరడంతో అధికారులు కార్యాలయాల గుండా వెళ్లే దారిని మూసివేశారు.





**పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**


చౌటుప్పల్లో గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపైకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మోగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్, సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కి పరామర్శ

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్ ):** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మంగళవారం మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఆయన తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించడంతో హైదరాబాదులో హరీష్ రావును కలసిన మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు పరామర్శించి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నోజు వేణుగోపాల్ చారి, భగవంత్ రెడ్డి,షకీల్, సలీం, సాయిరాం,దినేష్ లు ఉన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన నాయకులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మంగళవారం మునుగోడు బి ఆర్ ఎస్ నాయకులు కలిసి పరామర్శించారు..మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,యడవల్లి సురేష్ కుమార్, లింగస్వామి పాల్గొన్నారు..

# మహిళా అదృశ్యం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**



చిట్యాల మండలం వెలిమినే డు గ్రామానికి చెందిన మంకాల బుచ్చయ్య వయసు 45 సంవత్సరాలు తన భార్య అయిన మంకాల రేణుక వయసు 35 సంవత్సరాలు తేదీ 31/ 10 /2025 నాడు తన ఇంట్లో నుండి సాయంత్రం సమయంలో వెళ్లిపోయినది చుట్టుపక్కల బంధుమిత్రుల వద్ద వెతికిన ఎక్కడ కూడా ఆమె జాడ కనిపించలేదు భర్త మంకాల బుచ్చయ్య ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్ :** వ్యవసాయ మార్కెట్లలోకి అమ్మకానికి రైతులు తీసుకువచ్చిన తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల మున్సిపాలిటీలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని రైతు సంఘం నాయకులు సందర్శించి మొలకెత్తిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి నేడు ఆమాటలను గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు .ఆరుకాలం పండించిన పంట మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి నెలలు గడుస్తున్న మ్యాచరి పేరుతోటి వడ్లను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బంది



పడుతున్నారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్నట్టు వర్షాల వల్ల ఆ వడ్లు సైతం వర్షానికి కొట్టుకొని వెళ్లి మొలకలుగా మారడం వల్ల రైతులకు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మ్యాచర్ వంకతో కాలయాపన చేయకుండా రైతులు పండించినటువంటి పంటను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర నాయకులు చీరక అలివేలు,జల్లె పెంటయ్య, జక్కిడి రాంరెడ్డి, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఎండి రేష్మ, వెంకటేష్ ,సప్పిడి రాఘవరెడ్డి, జక్కీడి గోపాల్ రెడ్డి ,సుర్కంటి రాంరెడ్డి ,అలివేలు, రైతులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు

## ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు తెలిపారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించిందన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ల ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్



ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్:** భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలు జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాదులో జరుగుతున్నాయని,ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిబట్టుపల్లి అనురాధ కోరారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు జనవరి 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో వేదిక కానున్నాయని, దేశ నలుమూలల నుండి మహాసభకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలను చర్చించి రూపొందించబోయే,భవిష్యత్తు



కార్యచరణ,మహిళా ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనున్నదని అన్నారు. మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలను ముందుకు తెస్తుందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని తెలిపారు. మహాసభల జయప్రదం కోసం విస్తృతంగా గ్రామాలలో డోర్ టు డోర్ ప్రచారం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కల్లూరు నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి మల్లేపల్లి లలిత, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ,ఎండి రేష్మ,చింతల రజిత, రోడ్డ సోని,ఎండి హర్షయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం

- సదర్ కమిటీ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్



**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపూరం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం నిర్వహించారు. తోలుత దున్నరాజులకు అలంకరణ పూజలు చేసి పలు విన్యాసాలు ప్రదర్శింపజేశారు. యాదవులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దున్నపోతు విన్యాసాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యదవ్,బండారి నర్సింహా, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసు యాదవ్,పాక చిరంజీవి యాదవ్,పబ్బు రాజు గౌడ్,అందోల్ మైసమ్మ చైర్మన్ చిలుకురి మల్లారెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, యాదవ సంఘ గ్రామ అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈదదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేన, సభ్యులు బోయిని గోపాల్, ఈడుదుల నరేష్,గోపనగోని నగేష్,గొలుసుల శ్రీశైలం,కతరగోని శివ, సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్,ఈడుదుల రంజిత్, రాజేష్, కొత్త మహేష్ యాదవ్, బోయిని రాము యాదవ్,పెంబర్ల శ్రీకాంత్, బోయిని హరీష్ యాదవ్,మల్లికార్జున నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల విజయ్, రాంప్రసాద్ యాదవ్, ఈడుదుల సురేష్ యాదవ్,గోపి లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు,హరిప్రసాద్ యాదవ్,ఎర్రయ్య యాదవ్, ఈడుదుల మస్తాన్ బాబు,నార్లకొండ మాసయ్య,బోయిని లింగస్వామి,ఈడదుల ఆగయ్య యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి నారాయణ హై స్కూల్ లో ఘనంగా క్రీడా మహోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మంగళవారం నారాయణ హైస్కూల్లో ఘనంగా క్రీడా మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐలు శ్రీశైలం దేవేందర్ పీ ఏ సి ఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతో అవసరమని తెలియజెప్పి విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు ఇట్టి కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం వల్లి కుమార్ కోఆర్డినేటర్స్ కనకరాజు అనూష వనిత ప్రిన్సిపల్స్ దివ్య లక్ష్మణ్ తెరిసా స్వర్ణ రాణి డిన్స్ వైస్ ప్రిన్సిపల్ ఏవోస్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




# జలదిగ్బంధనంలో ప్రభుత్వ కార్యాలయాలు









- చౌటుప్పల్ ఊర చెరువు నిండి లోతట్టు కాలనీలలోకి వరద నీరు ...
- సర్వీస్ రోడ్డులో స్తంభించిన చిరు వ్యాపారాలు...
- మోడల్ స్కూల్ కు వెళ్లే దారి మునక...
- పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 04. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పుర పాలక కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లక్కారం, చౌటుప్పల్ ఊర చెరువులు పూర్తిగా నిండుకున్నాయి. చెరువుల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చౌటుప్పల్ లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు చౌటుప్పల్ ఊర చెరువు కింద ఉన్న పలు లోతట్టు కాలనీల ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన క్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. 13వ వార్డు పూర్తిగా నీట మునగడంతో ఇళ్ల చుట్టూ నీరు చేరి ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది.ఊర చెరువు కింద ఉన్న లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయమై రోడ్లను వరద నీరు ముంచెత్తింది. పలుమార్గాలలో రాకపోకలకు వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్లో వరద నీరు చేరడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పలు షాపులలోకి కూడా వరద నీరు చేరి వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. త్వరితగతిన వరద సమస్యకు పరిష్కార మార్గాన్ని చూడాలని వ్యాపారులు అధికారులను కోరుతున్నారు.

**-నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు...**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చెరువు పూర్తిగా నిండడంతో ఊర చెరువు అంచున ఉన్న ఎంపీడీవో కార్యాలయం, సంఘమిత్ర భవనం,మినీ పాల శీతలీకరణ కేంద్రం,టీటీడీ కళ్యాణ మండపం,ఆర్డీవో కార్యాలయాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. ఎంపీడీవో కార్యాలయం మాదిరిగానే ఆర్డీవో కార్యాలయం కూడా ముంపుకు గురయ్యే అవకాశం ఉంది. అలాగే స్మశాన వాటిక కూడా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ప్రభుత్వ కార్యాలయాలు నీట మునగడంతో అప్రమత్తమమైన అధికారులు పలు ముఖ్యమైన పైళ్లన సురక్షితంగా పై అంతస్తులోకి చేర్చినట్లు తెలిసింది.ఎంపీడీవో కార్యాలయం పూర్తిగా నీట మునగటంతో ప్రజా కార్యకలాపాల సేవలకు పూర్తిగా ఆటంకం ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాల క్రితం కూడా ఇదే మాదిరిగా ప్రభుత్వ కార్యాలయాలు జలదిగ్బంధనంలో చిక్కుకోవడంతో ఎమ్మార్వో కార్యాలయాన్ని మార్చారు. అలాగే ఆర్డిఓ, ఎంపీడీవో, సంఘమిత్ర కార్యాలయాలను కూడా సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రజా సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం భారీ వృక్షం కూలడంతో పలు ప్రజాసేవలకు అంతరాయం ఏర్పడింది.ఊర చెరువు వరదనీరు కార్యాలయాల ముందు ఉన్న రోడ్డుపైకి చేరడంతో అధికారులు కార్యాలయాల గుండా వెళ్లే దారిని మూసివేశారు.

**-ఇబ్బందులు ఎదుర్కొన్న మోడల్ స్కూల్ విద్యార్థులు....**

చౌటుప్పల్ ఉర చెరువు పూర్తిగా నిండడంతో ఎంపీడీవో,ఆర్డీవో కార్యాలయం ముందు నుంచి ఉన్న రోడ్డు పైకి చెరువు నీరు చేరడంతో ఆ రోడ్డు మార్గం గుండా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.ఆ రోడ్డు మార్గం గుండా నిత్యం ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు,లక్కారం గ్రామ ప్రజలు, మెడల్స్ లో ఉన్న కాలనీవాసుల రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు మార్గం పైకి పూర్తిగా చెరువు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రజలు వాపోతున్నారు.ఆ రోడ్డు మార్గం గుండా వెళ్లే పరిస్థితి లేక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వాహనాలు లక్కారం గ్రామం నుండి చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే పరిస్థితిని చక్క దిద్దాలని విద్యార్థులు,తల్లిదండ్రులు కోరుతున్నారు. చెరువులోకి భారీ వరద నీరు చేరి రోడ్డుపైకి నీరు రావడంతో ప్రజలు ఎవరు రాత్రివేళ ఆ మార్గం గుండా రాకపోకలు సాగించొద్దని అధికారులు కోరారు.

**-పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్లో గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపైకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మోగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్, సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డివైఎఫ్ఐ 46 దినోత్సవం

**నల్గొండ క్రైమ్ మిర్రర్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పూలమాలవేసి నివాళులర్పించారు డివైఎఫ్ఐ జెండాని జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ఆవిష్కరించారు అనంతరం సుభాష్ విగ్రహం నుండి క్లాక్ టవర్ ఎన్జీ కాలేజ్ మీదుగా శివాజీ నగర్ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా -డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి నాయక్ మల్లం మహేష్ లు మాట్లాడుతూ డివైఎఫ్ఐ దేశంలో అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు అందరికీ విద్య ఉపాధి అవకాశాల కోసం డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుంది అన్నారు. ఒకవైపు కొత్త ఉద్యోగాలు రావడం లేదు మరోవైపు ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడం జరుగుతుంది యువత ఉద్యోగాలు లేకపోవడంతో చెడు మార్గం పట్టే అవకాశం ఉందన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. డివైఎఫ్ఐ నల్గొండ జిల్లాలో గంజాయి, డ్రగ్స్



అరికట్టాలని 10 రోజులపాటు సైకిల్ యాత్ర నిర్వహించిందన్నారు డివైఎఫ్ఐ యువతని చైతన్యం చేస్తూ మంచి మార్గంలో పయనించే విధంగా కృషి చేస్తుందన్నారు. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అక్రమ్,కట్ట లింగస్వామి, బాబు, జిల్లా కమిటీ సభ్యులు పాలాది కార్తీక్, పోకల శశిధర్, అంజి, ఆశీర్వాదం,రమేష్, సుకుమార్, నాగేశ్వర్ రావు, రాజేష్, గోపికృష్ణ, షరీఫ్, రఘువరన్,బాలరాజు, రాంబాబు, వేణు తదితరులు పాల్గొన్నారు

# బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్ నగర్ అంగన్వాడి రెండో సెంటర్ సమీపంలో ఉన్న లయోలా హై స్కూల్లో విద్యార్థులకు ఐ సి డి ఎస్ సి డి పి ఓ లావణ్య ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఆడపిల్లల్ని రక్షిద్దాం ఆడపిల్లల్ని ఎదగనిద్దాం ఆడపిల్లల్ని చదవనిద్దాం శీర్షిక పైన మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన పై మాట్లాడుతూ శిశు విక్రయాలపై పిల్లల పైన అత్యాచా రాళ్ల పైన చట్ట పరమైన దత్తత తీసుకోవాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు ఆడపిల్లలు సమాజంలో ఎవరిని నమ్మొద్దని ఇతరులు ఎవరైనా ఇబ్బందికి గురి చేస్తే వారి నుండి మనమే రక్షించుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని బాల్యవివాహాలు చేసుకోవద్దని 18 సంవత్సరాలు నిండినంక బాగా చదువుకోవాలని ఉద్యోగము



చేసినంక స్థిరపడ్డాంక పెళ్లిళ్లు చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో లోయల స్కూల్ ప్రిన్సిపల్ సుందర్ రాజు సి డి పి ఓ వెంకటమ్మ జానకి లక్ష్మి ఉష.సూపర్వైజర్ సునీత అంగన్వాడి టీచర్లు దాడి అరుణ అపర్ణ జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీసీల కు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే కల్పించాలి

- **పెగడపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు నీరటి రాజకుమార్**
- **తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బీసీ నాయకులు**

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా బీసీ నాయకులు మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంటులో గవర్నర్ ఆమోదం తెలిపి బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీరటి




రాజ్ కుమార్, ఉప్పు రవి, ముల్క రాజేశం, తౌటు గంగాధర్, గంగుల కొమురెల్లి, పెద్ది బీరయ్య, చెట్ల రాజు, కూన కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, విజయ భాస్కర్, తడగొండ రాజు, సంధి మల్లారెడ్డి, సుర కంటి సత్తిరెడ్డి, కుంచె రాజేందర్, పుల్కం జగపతి, అడుప మారుతి, బాదినేణి మల్లయ్య, టిఆర్ఎస్ నాయకులు కట్ల తిరుపతి, రాచకొండ ఆనందం, తదితరులు పాల్గొన్నారు.




# రజక సంఘం మహాసభ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రజక వృత్తిదారుల మీద ఇప్పటికీ సామాజిక దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల సంఘం మండల మహాసభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో దళితుల తర్వాత కుల వివక్షతకు గురౌతున్న సేవా కులాలలో రజక,నాయీ బ్రాహ్మణ వంటి వృత్తిదారులు ఉన్నారని చెప్పారు. దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నందున రజక వృత్తిదారులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. గ్రామాలలో ఇనాం, లావణ్య పట్టా,అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా భూమి మీద ఉన్న వారికి హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్టంలో లక్ష మంది రజక వృత్తిదారులు ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, వారి సంక్షేమం కోసం 150 కోట్ల రూపాయలు కెటాయించినా,తగిన బడ్జెట్ కెటాయించక పోవడం విడ్డూరం గా ఉందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మోడ్రన్ దోభీ ఘాట్ లకు తగిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఐతరాజు యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమనగంటి స్వామి,రుద్రారపు పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులు ఆమనగంటి నరేష్, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహా,పాలమాకుల అర్జున్, గోలి మహేష్, మాజీ యం పి టి సి మెంబర్ ఎద్దులపురి క్రిష్ణ,దామనూరి కనకయ్య, ఐతరాజు మాధవి సైదులు,అమరోజు రాములు,బాతరాజు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై మంగళవారం మండల పరిషత్ కార్యంలో 15న విడత ఓపెన్ ఫోరం నిర్వహించారు. సామాజిక తనిఖీ సంబంధించన 17 గ్రామాలకు 5 కోట్ల విలువైన పనులకు 43 వేల రూపాయలు రికవరీ, జరిమానా కింద 5వేల రూపాయలు వేశారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శిరీష మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు నెలలో ఒకరోజు కూలీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఉపాధి పనుల ప్రణాళిక చేసి డాక్యుమెంట్ తయారు చేయాలని కోరారు. పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సంవత్సరం మార్చి లోపు పనులు పూర్తి చేసినట్లయితే పేమెంట్ తొందరగా అందుతాయని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ కేవైసీ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ రికార్డులను అప్డేట్ చేసి ఉంచాలని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీడీవో పీ.సునీత, అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ ఆశాలత, ఎస్ఆర్పి శ్రీకాంత్, ఏపీఓ మామిడి శ్రీరాములు,డిఆర్పీలు ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలు ఇవ్వమంటే విజిలెన్స్ దాడులు...

- బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్





**దేవరకొండ టౌన్ నవంబర్ 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు చేస్తున్న బంద్ కు మద్దతుగా, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరాసిస్తూ ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజు కళాశాల తరగతులు బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉ న్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నవంబర్ 3 నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు నిర్వీర్యం అవుతున్నాయని విజిలెన్స్ దాడులు. చేస్తున్నామని ప్రకటిస్తూ ప్రైవేట్ ఉన్నత కళాశాలల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్నారని, విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వమంటే తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సరికాదని, ఫీజు బకాయిలు మొత్తం ఇచ్చిన తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వంకు తనిఖీలు ఈరోజు గుర్తుకువచ్చాయని ఇన్ని రోజులు ఎందుకు రాలేదని? రాష్ట్రంలో 8వేల కోట్ల పైగా పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలుపెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఒకే సారీ ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రతినెల 500 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పి హామీ విస్మరించారని,యాజమాన్యాలు బకాయిల విడుదల కోసం దసరా పండుగ ముందు సమ్మె చేస్తే దసరా, దీపావళి పండుగలలోపుయాజమాన్యాలకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసగించి ఇప్పటికీ కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఓవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఉద్యమిస్తూ మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ నాయకులు జటావోని సతీష్, కొమ్ము భాను,రాంచరణ్, శివ,స్టాలిన్, మధు, నగేష్, సన్నీ, మాధవి, అనూష, అంజలి, ప్రభావతి,లక్ష్మి, గాయత్రి, వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ లో జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు బెహన్ జీ కుమారి మాయావతి నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం నూతనకల్ మండల అధ్యక్షులు కందుకూరి నరేంద్ర ఆధ్వర్యంలో "జన్ కళ్యాణ్ దివస్ "విజవంతంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా జరిగే జనా కళ్యాణ్ దివాస్ కార్యక్రమం ప్రతీ గడప గడపకు ప్రచారం చేస్తూ నూటికి 93% శాతం మెజారిటీగా బహుజన సబ్బండా వర్గాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల పేదలు అందర్నీ కలిశారు .ఈ బహుజన ఉద్యమంలో బహుజన సమాజ్ పార్టీలో మేమంతా భాగస్వామ్యమని చాలామంది ప్రజలు విరాళ ఇస్తూ చాలా ఆప్యాయంగా పలకరించడం జరిగింది. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పీ ముఖ్య నాయకులు :సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు (రావణ్ ) తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు చెరుకు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పడుదల అనిల్ కుమార్, జిల్లా మెంబెర్ కాసర్ల మధుసూదన్, సలెంద్ర, ఓయూ రాష్ట్ర అధికార ప్రతినిధి నూతనకల్ మండల కార్యదర్శి నకేరకంటి మహేష్, నకేరకంటి నవీన్, జిల్లా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత చరిత్ర సినిమా షూటింగ్ ప్రారంభం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం హైదరాబాద్ పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# గుడిబండ సాగర్ కాలువలో పడి వ్యక్తి మృతి

- ఒకరికి తీవ్ర గాయాలు

**కోదాడ నవంబర్ 04 ( క్రైమ్ మిర్రర్ ):**కోదాడ ముత్యాల బ్రాంచ్ కెనాల్ సబ్ కెనాల్ గుడిబండ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బాలాజీ నగర్ కు చెందిన శ్రీరాములు తిరపయ్య వయస్సు 25 సంవత్సరాలు, ఆవుల వీరబాబు ఇద్దరూ కలిసి గోర్లు మేపటానికి గుడిబండ కాలువ వైపు వెళ్లారు కాలువ డ్రాపుల వద్ద గోర్లు నీళ్లలో పడగా అది గమనించిన తిరపయ్య వీరబాబులు గొర్రెలను కాపాడదామని నీళ్లలోకి దిగగా ప్రమాదవశాస్తూ నీళ్లలో పడి శ్రీరాములు తిరపయ్య అక్కడికక్కడే మృతి చెందాడు వీరబాబు నీళ్లలో మునిగిపోతుంటే గమనించిన కొందరు బయటికి తీసి మెరుగైన వైద్యం కోసం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రెస్క్యూ టీం వారు సంఘటన స్థలానికి చేరుకొని తిరపయ్య మృతదేహాన్ని బయటికి తీశారు.

# పత్తి రైతుల ఆందోళన.. తేమ పేరుతో ఇబ్బందులు..

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట యమపాశాలు- మెండు.
- అడుగడుగునా రైతులకు అన్యాయమే.. ప్రభుత్వ తీరుపై ఆగ్రహం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-**మండలంలోని యరుగండ్లపల్లి లక్ష్మీ నరసింహా స్వామి ఆగ్రో పత్తి మిల్లు ముందు, పత్తి రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున కొనసాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కఠినంగా వ్యవహరిస్తున్నాయని రైతులు మండిపడుతున్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి, మర్రిగూడ మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పత్తి దిగుబడిని ఎకరాకు 12 క్వింటాల నుండి, 7 క్వింటాలకు తగ్గించడం రైతుల పట్ల తీవ్ర అన్యాయమన్నారు. రైతులు శ్రమించి పండించిన పత్తికి, సరైన న్యాయమైన ధర ఇవ్వకపోవడం, ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోవడం, రైతులను కష్టాల్లోకి మరింత నెట్టివేసిందన్నారు. రైతుల పట్ల మోసపూరిత వ్యాఖ్యలు చేయడం తగదని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. తడిసిన పత్తిని వెంటనే కొనుగోలు చేసి, ఎంత పత్తి మిల్లు వద్దకు వచ్చినా నిర్దేశిత ధరలకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు కార్పెట్లు, పడాలు, వంటి సహాయక సామగ్రి అందజేసిందా అని ప్రశ్నించారు. రైతుల సమస్యల పట్ల వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పత్తి రైతులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏదేమైనా రైతన్నకు ప్రభుత్వం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారం అందించాలని కోరుతున్నారు.



# భవిష్యత్తు ప్రణాళికతో ముందుకు వెళ్తాం

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్ :** భవిష్యత్తులో ఎంత వరద నీరు వచ్చిన ఇబ్బందులు కలగకుండా పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు వార్డులలో కలియతిరిగి పరిశీలించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు అలుగుబోయడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పక్కన రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీటిని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి,నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం వారు మాట్లాడుతూ... అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పద్ద చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుందన్నారు. చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేదని గుర్తు చేశారు. ఈ వరద ముప్పును ముందే ఊహించి వరద వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు నుండి వచ్చే వరద నీటిని డైవర్షన్ చేసామన్నారు. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైనేజీ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైనేజీ అడ్డంకిగా మారిందన్నారు. దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరిందన్నారు. విషయం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాలను స్థానిక ఆర్డీవో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసిందన్నారు. 5,13 వార్డులలో సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వలిగొండ రోడ్డు, వెంకటరమణ కాలనీ, జయభూమి వెంచర్ లలో నీటిని తాళ్ల సింగారం చెరువులోకి నీరు పోయే విధంగా హిటాచి తో నీటి ప్రవాహ కాలువను శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. తంగేడిపల్లి నందలి బీసీ కాలనీ, రెడ్డిచెరువులను పరిశీలించి పైపులైనుకు అంచనాలు తయారు చేయవలసింది ఏ.ఈ ని ఆదేశించారు. వరద నీటితో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ,స్థానిక కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చౌటుప్పల్ ఊర చెరువు అలుగునీరు ఎడవైపు ఉన్న బస్టాండ్, హ్యాండ్లూమ్ మార్కెట్, గృహ నివాసాలు, చిన్న కొండూరు రోడ్డు, గాంధీ పార్క్ సర్వీస్ రోడ్ లో ఉన్న వ్యాపార సముదాయాలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల విప్లవ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిగిరెట్ ప్యాకెట్స్ పట్టివేత

**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ప్రభుత్వంచే నిషేధింపబడిన సిగరెట్ ప్యాకెట్స్ అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపిన వివరాలు ప్రకారం... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ నిషేధిత సిగరెట్ ప్యాకెట్లు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో వెంటనే పోలీస్ సిబ్బంది కే జానకి రాములు, రామకృష్ణ ఏఆర్పిసి లు అక్కడికి వెళ్లి వనపర్తి వీరయ్య అనే పేరు ఉన్న కిరాణా షాపును తనిఖీ చేయగా అందులో



పారిస్ సిగరెట్ బిగ్ ప్యాకెట్స్-50, హెచ్ 10 సిగరెట్స్-15 బాక్సులు, ఏ -10 సిగరెట్స్ 08 బాక్సులు దొరికాయని తెలిపారు. పోలీసుల విచారణలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంకు చెందిన వనపర్తి శివకుమార్ ( 32) ను షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిగా గుర్తించామన్నారు. ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపారు.

## తంగడపల్లి చెరువులో కాలుజారి పడి వ్యక్తి మృతి



**చౌటుప్పల్.నవంబర్ 04. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం, తంగడపల్లి గ్రామంలోని చెరువులో ఓ వ్యక్తి కాలు జారిపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు చామకూర రాజయ్య (51) మంగళవారం తన బావ అంజయ్యతో కలిసి సుమారు మూడు గంటల ప్రాంతంలో తంగడపల్లి చెరువు నిండినందున చూడడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చామకూర రాజయ్య కాలుజారి చెరువులో పడిపోగా పక్కనే ఉన్న తన బావ అంజయ్య రక్షించడానికి ప్రయత్నించగా అప్పటికే నీటిలో మునిగిపోయాడని వెంటనే ముగ్గురు వ్యక్తులు చెరువులోకి దూకి ఒడ్డుకు తీసుకొని రాగా అప్పటికే రాజయ్య చనిపోయాడని తెలిపారు. మృతుడి భార్య చామకూర లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

# చట్టానికి వ్యతిరేకంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటాం

**కుల్కచర్ల ఎస్ఐ వి రమేష్ కుమార్**

**అక్రమంగా నిలువ ఉన్న ఇసుక డంపులను రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** చట్టానికి వ్యతిరేకంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ తెలిపారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో ఇసుక దంపులు నిల్వ చేసినట్లు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం అందడంతో కుల్కచర్ల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి రమేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డబ్బులు రెండు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించారు. ఈ విషయమై కులకచ్చర్ల మండల రెవెన్యూ అధికారి మనోహర్ చక్రవర్తికి తెలియజేయడం జరిగింది. చట్టం ప్రకారము చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇసుక అక్రమ రవాణా నిల్వలు వ్యాపారం చట్టవిరుద్ధమైనవని ఇలాంటి అక్రమ కార్యకలాపాలు చేసేవారు భారతీయ నాగరిక సురక్ష సాన్హిత 2023 ప్రకారము శిక్షారులు అవుతారని వారు తెలిపారు. అందువల్ల ఇసుక అక్రమ రవాణా దారులు ఇసుకలు నిల్వ ఉంచి వ్యాపార కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఇకపై ఇలాంటి అక్రమ ఇసుక డబ్బులు రవాణా ఘనంగా గుర్తించినచొ సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాలను ఇసుకను స్వాధీనం చేసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి రమేష్ కుమార్ తెలిపారు.



## పట్టపగలే దొంగతనానికి ప్రయత్నించి పట్టుబడ్డ మహిళా దొంగ

గ్రామస్తుల సమాచారంతో మహిళాదొంగను అరెస్టుచేసిన పోలీసులు



**కోదాడ నవంబర్ 04 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ,: మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ తమ్మర బండపాలెంలో మంగళవారం పట్టపగలే దొంగతనానికి ప్రయత్నించి పట్టుబడ్డ మహిళా దొంగ నాలుగో వార్డ్ లో నివాసముంటున్న షేక్ జరీనా ప్రతిరోజు వ్యవసాయ పనులకు వెళ్లేది రోజువారీ గానే ఈరోజు కూడా వ్యవసాయ పనులకు వెళ్లింది పట్టపగలే జరీనా తల్లిదండ్రులు లేని సమయంలో ఇదే అదునుగా ఇంటిలోకి ప్రవేశించి తాళం తీసి బీరువా తాళం తీసి దొంగతనానికి పాల్పడే సమయానికి తల్లిదండ్రులు గమనించి పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు దొంగలించిన డబ్బు బంగారం వివరాలు తెలియవలసి ఉన్నది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ మహిళాది కూచిపూడి గా గుర్తించారు.ఈ మహిళ పేరుమీద ఇంతకుముందు అనేక నేరాలు ఉన్నట్లు సమాచారం.

## విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన



**త్రిపురారం క్రైమ్ మిర్రర్, నవంబర్ 4 :** నల్లగొండ జిల్లా త్రిపురారం మండల పరిధిలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పెద్దదేవులపల్లి గ్రామంలో మిర్యాలగూడ రూరల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు విద్యుత్ లైన్ల సమీపంలో జాగ్రత్తలు పాటించాలని, తడి నేలల్లో పనులు చేసే సమయంలో విద్యుత్ పరికరాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో త్రిపురారం సహాయక ఇంజనీర్ ఏ. బాలు నాయక్, సబ్ ఇంజనీర్ పవన్ కుమార్, లైన్ మెన్ రషీద్, బిల్ రీడర్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు. వారు విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ భద్రతపై గ్రామస్తులు, రైతులు మంచి అవగాహన పొందారు.

## విలేకరులపై భూతు పురాణం, వాట్స్ యాప్ గ్రూపుల్లో వ్యంగంగా పోస్టులు






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 04:** ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారాన్ని భయట పడేలా వార్త రాసిన విలేఖరి పై కొంత మంది వ్యక్తులు దాడికి యత్నించారు. ఇట్టి విషయాన్ని పత్రిక స్వేచ్ఛ కి భంగం కలిగేలా చేస్తున్నారని వారు హత్నూర పోలీసులకి మంగళవారం పిర్యాదు చేశారు. సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, నస్తీపూర్ పూర్ గ్రామ పరిధిలోని శ్రీ రామ కాలనిలో ఈ కబ్జా వ్యవహారం భయట పడింది. అయితే సోమవారం ఇట్టి విషయాన్ని పత్రికలు బ్యానర్ ఐటెంగా ప్రచురించాయి. అంతే కబ్జాదారుల కు వత్తాసు పలుకుతూ కొంత మంది వ్యక్తులు ఎదురు దాడికి దిగారు. హత్నూర వాయిస్ అనే వాట్స్ యాప్ గ్రూపులో విలేఖరుల పై అనుచిత వ్యాఖ్యలు ప్రారంభించారు. ఊరోళ్లు ఆ భూమిని ఒక గుడిలో పని చేసే పంతులు కు ఇచ్చామని, గ్రామస్తుల కన్నా చట్టాలు గొప్పవి కావని పోస్టులు పెట్టారు. అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారు. అంతే కాకుండా ఒక విలేఖరి ఫోను చేసి నువ్వు వార్త ఎందుకు రాశావు నీ అయ్యా ఆస్తి ఏమన్నా దానం చేశామా అని దురుసుగా మాట్లాడారు. రాయలేనన్ని భూతు మాటలు తిడుతూ భూతు పురాణం ఎత్తుకున్నారు. ఇట్టి విషయం మాట్లాడుదామా అని మరో విలేఖరి ని గ్రామ చావిడి దగ్గరికి పిలిచి సుమారు 20 మంది వరకు దాడికి యత్నించారు. ప్రభుత్వ భూములు ధారాదత్తం చెయ్యడానికి గ్రామస్తులకు అధికారం ఉందా.? ఉంటే చట్టాలు ఎందుకు దానికి పంచాయతీ వ్యవస్థ ఎందుకు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

**నస్తిపూర్ లో ప్రభుత్వ భూమి కబ్జా పై ఎమ్మార్వో స్పందన:**

ఈ వ్యవహారం పై స్థానిక తహశీల్దార్ ని వివరణ అడుగగా తాను సర్వేయర్ తో కలిసి నస్తీపూర్ సందర్శించానని చెప్పారు. సర్వే నెంబర్ 42 ప్రభుత్వ భూమియే నని చెప్పారు. కానీ గ్రామస్తులు అందరూ ఆ స్థలాన్ని అక్కడి పంతులుకి ఇచ్చామని చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తనకు ఒక మెమోరాండం ఇచ్చారని తహశీల్దార్ పర్వీన్ షేక్ చెప్పారు. దాని మీద చట్ట రిత్యా రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కార్తీక పౌర్ణమి...ప్రాముఖ్యత

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి నాడు కార్తీక పౌర్ణమి జరుపుకుంటాము. కార్తీక పౌర్ణమి రోజున నదులలో స్నానం చేయడం, దీపాలు వెలిగించడం మరియు శివాలయాలలో ప్రత్యేక పూజలు చేయడం శివుని అనుగ్రహం పొందడానికి పాటిస్తు ఉంటారు, 365 వత్తులతో దీపారాధన చేయడం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసిన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.

**కార్తీక దీపాలు**

మట్టి దీపాలు లేదా పిండి దీపాలను వెలిగిస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. పిండి దీపాలను వెలిగించాలనుకుంటే 5 లేదా 7 దీపాలను వెలిగించవచ్చు. కొబ్బరి దీపాన్ని కూడా ఈ దీపాలతో పాటుగా వెలిగించండి.

**జపించాల్సిన మంత్రాలు**

ఈరోజు “ఓం నమశ్శివాయ” అనే మంత్రాన్ని 21 సార్లు జపిస్తే మంచిది. లేదా “ఓం నమో భగవతే వాసుదేవాయ” అనే మంత్రాన్ని కూడా జపించవచ్చు.

**చెట్ల కింద దీపారాధన**

రావి చెట్టు కింద దీపారాధన చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. లేదా ఉసిరి చెట్టు కింద కూడా చేయవచ్చు. ఉసిరి చెట్టు కింద ఉసిరి దీపాలు వెలిగిస్తే శుభ ఫలితాలు ఎదురవుతాయి.

**365 దీపాలు వెలిగించే విధానం**

365 వత్తులతో దీపాన్ని వెలిగించేటప్పుడు అగ్గిపుల్లతో లేదా కొవ్వొత్తితో వెలిగించకండి. అగరబత్తితో వెలిగించడం మంచిది. ఈ వత్తులు వెలిగించిన తర్వాత అక్షింతలు వేసి.. “దామోదరం ఆవాహయామి” లేదా “త్రయంబకం ఆవాహయామి” అని చెప్పుకోవాలి.



**కార్తీక పౌర్ణమి రోజు ఏం చేయాలి?**

తెల్లవారుజామున నిద్రలేచి దీపారాధన చేయాలి. తప్పకుండా నది స్నానం చేయడం ముఖ్యం. అలా చేయడం వలన తెలిసి చేసిన, తెలియక చేసిన పాపాలన్నీ తొలగిపోతాయి. అఖండ పుణ్యప్రాప్తిని పొందవచ్చు. ఒకవేళ నది స్నానం చేయలేని వారు గంగాజలం లేదా పసుపును స్నానం చేసే నీళ్లలో కలుపుకుని, పుణ్య నదుల పేర్లను తలుచుకుంటూ స్నానం చేయండి. గడపలకు పసుపు రాసి బొట్లు పెట్టండి. బియ్యం పిండితో ఇంటి ముందు ముగ్గు వేయండి. ఇంటికి మామిడి తోరణాలు కట్టి అందంగా అలంకరించండి. గుమ్మం అందంగా ఉంటే ఐశ్వర్యం కలుగుతుంది. తెల్లవారుజామున 5 నుంచి 9 గంటల వరకు పూజ చేసుకోవచ్చు. కార్తీక పౌర్ణమి నాడు నారికేళ దీపాన్ని వెలిగిస్తే చాలా మంచిది. పూజ గదిలో ఉన్న శివపార్వతుల ఫోటోకు, లక్ష్మీనారాయణుడికి పూల దండలు వేయండి, అందంగా అలంకరించండి. ఆడవారు తప్పకుండా ఈరోజు కాళ్లకు పసుపు రాసుకోవాలి. కార్తీక పౌర్ణమి నాడు ఎరుపు రంగు లేదా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరిస్తే మంచిది.